సునీత లక్ష్మారెడ్డి పాదయాత్రపై అపర్ణ సంచలన వ్యాఖ్యలు.. 2





# సంగారెడ్డి మెదక్



# అనుమతులు రాకుండానే భారీ ప్రహరీ గోడ!



- 115 ఎకరాల వెంచర్ చుట్టూ నిర్మాణ పనులు..
- అనుమతులు లేని నిర్మాణాలకు అధికారుల అండదండలేనా?
- అక్రమమని తెలిసినా జిల్లా స్థాయి పంచాయతీ అధికారుల మౌనం..
- ప్రజా జ్యోతి వరుస కథనాలతోనూ స్పందన కరువు..





**కొండాపూర్: ప్రజా జ్యోతి**

అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారు.. కానీ అనుమతులు రాకముందే ఏకంగా భారీ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించారు. అక్రమ నిర్మాణమని తెలిసినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా.. లేక వారి అండదండలతోనే పనులు కొనసాగుతున్నాయా అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.కొండాపూర్ మండలం మన్నాన్పల్లి గ్రామ శివారులోని లక్ష్మారెడ్డిగూడెం గేటు సమీపంలో, శంకర్‌పల్లివికారాబాద్ ప్రధాన రహదారి పక్కన సర్వే నంబర్లు 36, 37, 42, 43, 44, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 80, 81, 82, 83లో కలిపి దాదాపు 115 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఈ వెంచర్ చుట్టూ భారీ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ఇటీవల ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

మిగతా 2 లో


ప్రజాజ్యోతి

అధికారులారా అక్రమాలు చూడండి


ప్రజాజ్యోతి

అధికారులారా అక్రమాలు చూడండి

# అనుమతులు రాకుండానే భారీ ప్రహరీ గోడ!

మొదటిపేజీ తరువాయి

**ఎకరాకు కోట్ల విలువైన భూమి.. నిబంధనలు గాలికి?**

ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ భూమికి భారీగా మార్కెట్ విలువ ఉందని స్థానికులు చెబుతున్నారు. ఎకరాకు సుమారు రూ.5 కోట్ల వరకు విలువ పలుకుతున్న భూమిలో వెంచర్ చుట్టూ భారీ ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పూర్తి స్థాయి అనుమతులు రాకముందే నిర్మాణ పనులు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమైతే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహించడం చర్చనీయాంశంగా మారింది.

**ప్రజా జ్యోతి కథనాలు వచ్చినా.. అధికారుల్లో చలనం ఏది?**

ఈ వ్యవహారంపై ప్రజా జ్యోతి దినపత్రికలో పలుమార్లు కథనాలు ప్రచురించినప్పటికీ, సంబంధిత జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా మౌనం వహించడంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**వివరణ కోసం ఫోన్ చేసినా.. స్పందించని డీపీఓ, డీఎల్‌పీఓ**

**ఈ విషయంపై వివరణ కోరేందుకు డీపీఓ, డీఎల్‌పీఓ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా ఫోన్‌లు ఎత్తకపోవడం గమనార్హం. ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వివరణ ఇవ్వకపోవడంపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.**

పంచాయతీ కార్యదర్శి వివరణ.నోటీసు ఇచ్చాం.. అయినా పనులు కొనసాగుతున్నాయి

మన్నాన్పల్లి పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.. వెంచర్ నిర్వాహకులకు వాట్సాప్ ద్వారా నోటీసు జారీ చేసి, నిర్మాణ పనులు నిలిపివేయాలని సూచించినట్లు తెలిపారు.అయితే, పనులు ఆపాలని చెప్పినప్పుడు వెంచర్ యజమానులు "మా భూమిలో మేము గోడ నిర్మించుకుంటే మీకు ఏమి ఇబ్బంది?" అంటూ సమాధానం ఇచ్చారని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

**నోటీసులకు లెక్కలేదా? అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారా?**

పంచాయతీ అధికారులు పనులు నిలిపివేయాలని సూచించినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగితే తదుపరి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్న ప్రశ్న తలెత్తుతోంది. కేవలం వాట్సాప్ నోటీసులతో సరిపెట్టారా? లేక నిర్మాణాన్ని అడ్డుకునే అధికారిక చర్యలు ఎందుకు చేపట్టలేదన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

అనుమతులు రాకముందే నిర్మాణ పనులు ఎలా ప్రారంభమయ్యాయి?

అక్రమమని తెలిసినా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?

ప్రజా జ్యోతి వరుస కథనాలపై జిల్లా స్థాయి అధికారులు ఎందుకు స్పందించడం లేదు?

వెంచర్ నిర్వాహకులకు అధికారుల అండదండలు ఉన్నాయా?

ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. 115 ఎకరాల భారీ వెంచర్ వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.







# సునీత లక్ష్మారెడ్డి పాదయాత్రపై అపర్ణ సంచలన వ్యాఖ్యలు..

మొదటిపేజీ తరువాయి

- రాజకీయ పబ్బం గడుపుకునేందుకే ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాదయాత్ర!
- రోడ్డు దుస్థితిపై పదేళ్లు మౌనం.. ఇప్పుడు పాదయాత్రల పేరుతో హడావుడి
- తెలంగాణ రక్షణ సేన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చలంగారి దండే అపర్ణ

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 30:**

వెల్దుర్తిమెదక్ రహదారి దుస్థితిపై ప్రజల ఆగ్రహం వెల్దుర్తి నుంచి మెదక్ వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా శిథిలావస్థకు చేరి వాహనదారులకు నరకయాతనగా మారిందని, రహదారి దుస్థితి కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి చలంగారి దండే అపర్ణ ఆరోపించారు.ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రస్తుత ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వెల్దుర్తిమెదక్ రహదారి నిర్మాణం కోసం రూ.18 కోట్లు మంజూరు చేయించామని ప్రకటించారని, త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని ప్రజలకు హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఆ హామీలు కార్యరూపం దాల్చకుండా కేవలం మాటలకే పరిమితమయ్యాయని విమర్శించారు.పదేళ్లు గుర్తుకురాని రోడ్డు.. ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చింది? బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో వెల్దుర్తిమెదక్ రహదారి సమస్య ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ఎందుకు గుర్తుకు రాలేదని అపర్ణ ప్రశ్నించారు. ప్రజల నుంచి ఆదరణ తగ్గుతున్న నేపథ్యంలోనే రాజకీయంగా మైలేజ్ పొందేందుకు పాదయాత్ర పేరుతో కొత్త డ్రామాకు తెరలేపారని తీవ్రస్థాయిలో విమర్శించారు.ఎన్ని పాదయాత్రలు చేసినా ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, హామీలు ఇచ్చి అమలు చేయని నాయకులను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.

**రూ.18 కోట్ల నిధులు ఏమయ్యాయి?**

గతంలో మంజూరైనట్లు చెప్పిన రూ.18 కోట్ల నిధులు ఎక్కడికి వెళ్లాయని అపర్ణ నిలదీశారు. వెల్దుర్తి, ఉప్పులింగాపూర్, రామాయంపల్లి, బండపోసాన్‌పల్లి, శెట్టిపల్లి తదితర ప్రాంతాల ప్రజల రహదారి సమస్యలను పట్టించుకోకుండా, ఆ నిధులను ఇతర ప్రాంతాల అభివృద్ధికి మళ్లించారనే ఆరోపణలపై ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.వెల్దుర్తి మండల ప్రజల సమస్యలను ఏళ్ల తరబడి పట్టించుకోకుండా ఇప్పుడు రోడ్డు విస్తరణ పేరుతో పాదయాత్రలు చేయడం ప్రజల కళ్లకు పొడి చల్లే ప్రయత్నమేనని అపర్ణ మండిపడ్డారు.ముందుగా నిధుల లెక్క చెప్పాలి.. తర్వాతే పాదయాత్రలు చేయాలిప్రజలకు ఇచ్చిన హామీలు, మంజూరైన నిధులు, చేపట్టిన పనులపై ఎమ్మెల్యే బహిరంగంగా సమాధానం చెప్పాలని అపర్ణ డిమాండ్ చేశారు. రహదారి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలకు రాజకీయ హామీలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఆమె స్పష్టం చేశారు.

# జాతీయ రహదారిపై కారులో చెలరేగిన మంటలు

మెదక్ (ప్రజా జ్యోతి)

44వ నంబరు జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్నటువంటి కారులో ఒకేసారి మంటలు చెల్లారేగాయి ఈ దృశ్యం చేగుంట మండల్ రెడ్డిపల్లి గ్రామం సమీపంలో రాగా జరిగింది కారులో ఒకేసారి మంటలు చెలరేగడంతో కారులో ప్రయాణించే వ్యక్తులు బ్రాయ్ బ్రాంతులకు గురయ్యారు వెంటనే తేరుకొని సకాలంలో కారు నుండి బయటకు దిగారు ప్రాణం నష్టం ఏమీ జరగలేదు కానీ మంటలకు కారు కాలి బూడిదయింది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు కామారెడ్డి జిల్లా బిక్నూర్ గ్రామం నుండి హైదరాబాద్ ప్రయాణిస్తుండగా ఈ సంఘటన జరిగింది సంఘటన స్థలానికి సకాలంలో చేరుకొని పోలీస్ సిబ్బంది మరియు ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పడం జరిగింది పోలీస్ అధికారులు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలపడం జరిగింది.









## పాపన్నపేటలో అఖండ శివనామ స్మరణ

మెదక్ (ప్రజా జ్యోతి)



పాపన్నపేట మండలం కురివాడ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో అఖండ శివనామ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గ్రామ పెద్దలు, భక్త బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఏడు రోజుల పాటు నిర్విరామంగా "ఓం నమః శివాయ" నామస్మరణ కొనసాగనుంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఆలయ అర్చకులు శ్రీ రమేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామాల భజన మండళ్ల సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ.. శ్రావణ మాసంలో శివనామస్మరణ చేయడం వల్ల మనసుకు ప్రశాంతత చేకూరుతుందని, భగవంతుని అనుగ్రహం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నందగోకుల్ రోడ్డు.. పాపం ఎవరిది



మెదక్ (ప్రజాజ్యోతి )

బీ ఆర్ఎస్ పార్టీ నిన్న చేసిన పాదయాత్ర పై అన్ని పార్టీలు నిరసనగలం వ్యక్తం చేస్తున్నాయి గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నటువంటి బీ ఆర్ఎస్ పార్టీ ఈ విధంగా మాట్లాడడం సరికాదని సిగ్గుచేటని ఎన్నికల ముందు రోడ్డు శాంక్షన్ చేసి పనులు జరగలేదు అనడం సరైన పద్ధతి కాదని అనడం జరిగింది.నందగోకుల్చల్మెద కమాన్ రహదారి నిర్మాణం విషయంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్రెడ్డి చేపట్టిన పాదయాత్రపై మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హాఫీజ్ ముల్లా స్పందించారు.రహదారి పనులు ప్రారంభించిన ఘనతను బీఆర్ఎస్ చెప్పుకుంటున్నప్పుడు.. పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటానికి సంబంధించిన బాధ్యతను కూడా ఆ పార్టీయే తీసుకోవాలని ఆయన అన్నారు. రహదారి నిర్మాణ పనులు నిలిచిపోవడానికి కారణాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.




# త్రిబుల్ ఆర్ భూసేకరణలో మెదక్ జిల్లా అధికారుల సమన్వయం భేష్

**మెదక్ (ప్రజాజ్యోతి)**

రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) భూసేకరణ ప్రక్రియలో మెదక్ జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆర్అండ్‌బీ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్ ఐఏఎస్ ప్రశంసించారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులతో భూసేకరణ అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూసేకరణ పురోగతిని అధికారులు వివరించారు. ఇప్పటికే పాస్ అయిన భూముల వివరాలను పోర్టల్‌లో నమోదు చేసి, రైతులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని గంగాధర్ సూచించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లాలో భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ భూసేకరణలో పారదర్శకత పాటిస్తూ, పాస్ అయిన భూములకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయితే ఆర్ఆర్ఆర్ నిర్మాణ పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, నేషనల్ హైవే అధికారులు, నర్సాపూర్, తూప్రాన్ ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వివాహానికి అండగా నిలిచిన జీఎంఆర్ ఫౌండేషన్

**నారాయణఖేడ్, ఆగస్టు 30:**

నాగల్గిద్ద మండలం కిషన్ నాయక్ తండాకు చెందిన రాథోడ్ సక్కుబాయి, రవీందర్ నాయక్ దంపతుల కుమార్తె వివాహానికి అవసరమైన కొంత సహాయాన్ని జీఎంఆర్ ఫౌండేషన్ తరఫున ఆదివారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ..జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గుట్టపు మచ్చేందర్ ఆదేశాల మేరకు వివాహానికి అవసరమైన సహాయాన్ని అందజేశామన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ తండ మాజీ సర్పంచ్ రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రహ్లాద్, నాయకులు తుకారాం, మాజీ వార్డు సభ్యుడు సాయిలు, యువ నాయకులు మోహన్, రవీందర్, విఠల్, పెంట్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనపై బీజేపీ ప్రశ్నల వర్షం

- మెదక్ జిల్లా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు కాంగ్రెస్ పార్టీపై ఈ విధంగా విరుచుకుపడ్డాడు.
- కాంగ్రెస్ పాలనపై సొంత పార్టీ నేతల కుటుంబాల్లోనే అసంతృప్తి ఉంటేడ ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకుని వెళ్తారు?
- రేవంత్ రెడ్డి మంత్రులారాడ ఎమ్మెల్యేలారాడ ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండి!

**మెదక్ (ప్రజాజ్యోతి)**




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయి? ఎన్నికల ముందు చెప్పిన మాటలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు మధ్య ఇంత వ్యత్యాసం ఎందుకు వచ్చింది? అనే ప్రశ్నలకు కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. ఇప్పుడు పరిస్థితి ఏ స్థాయికి చేరిందంటేడ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సొంత మంత్రి కుటుంబం నుంచే అసంతృప్తి వ్యక్తమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తోందని ప్రజలను నమ్మించడానికి కాంగ్రెస్ నాయకులు ఏ ముఖం పెట్టుకుని గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వెళ్లబోతున్నారు? ప్రజలకు కావాల్సింది మాటలు కాదుడ మార్పు. ప్రజలకు కావాల్సింది ప్రచారం కాదుడ పనితీరు.

**ప్రజలకు కావాల్సింది రాజకీయ డ్రామాలు కాదుడ హామీల అమలు.**

రైతులకు ఇచ్చిన హామీలు, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగులకు భరోసా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌స్కాలర్‌షిప్‌లు, మహిళలకు ఇచ్చిన హామీలు, పేదలకు సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులుడ ఇలా ప్రతి రంగంలోనూ ప్రభుత్వం తన పనితీరును ప్రజల ముందుంచాలి. "మేము బాగా పనిచేస్తున్నాం" అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం కాదుడ ప్రజలు "మీరు బాగా పనిచేశారు" అని చెప్పే పరిస్థితి రావాలి.

**రేవంత్ రెడ్డి మంత్రులారా, ఎమ్మెల్యేలారాడ**

ఇప్పటికైనా ప్రజల గొంతును వినండి. పార్టీ అంతర్గతంగా వస్తున్న అసంతృప్తి సంకేతాలను నిర్లక్ష్యం చేయకండి. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కేవలం ప్రచారంతో కప్పిపుచ్చాలని చూస్తే, రాబోయే ఎన్నికల్లో దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది.



**ఎన్నికలు ఇంకా దూరంగా ఉన్నాయని అనుకోవడం కాంగ్రెస్ పార్టీకి ప్రమాదకరం.**

ప్రజలు ఐదేళ్ల పాలనను ఐదేళ్లు పూర్తయ్యాక మాత్రమే అంచనా వేయరు. ప్రతి హామీని, ప్రతి నిర్ణయాన్ని, ప్రతి సమస్యను ప్రజలు ఇప్పటి నుంచే గమనిస్తున్నారు.

**కాంగ్రెస్ నాయకులు ఒక విషయం గుర్తుంచుకోవాలి**

అధికారం శాశ్వతం కాదుడ ప్రజల తీర్పే అంతిమం.

**రాబోయే ఎన్నికల్లో ఎవరు ఎన్ని మాటలు చెప్పారు అన్నది కాదు**

ఎవరు ప్రజల కోసం పనిచేశారు? ఎవరు హామీలు అమలు చేశారు? ఎవరు ప్రజల పక్షాన నిలబడ్డారు? అన్నదే ప్రజలు తీర్పు చెప్పే అంశం.

**కాబట్టి రేవంత్ రెడ్డి మంత్రులారాడ ఎమ్మెల్యేలారా**

ఇప్పటికైనా ప్రచారాన్ని పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టండి. ప్రజల సమస్యలను పరిష్కరించండి. లేకపోతే ప్రజలు ఇచ్చే తీర్పు ఎంత కఠినంగా ఉంటుందో రాబోయే ఎన్నికలు మీకు గుర్తు చేస్తాయి.

# చేతిలో ఫోన్.. వెన్నెముక డౌన్!

## – గంటల తరబడి మొబైల్ వినియోగం – ‘టెక్ నెక్’ వెన్ను, మెడ, భుజాలపై తీవ్ర ప్రభావం

## – వంగిన తల పెరుగుతున్న మెడ భారం– చిన్న వయసులోనే పెద్ద సమస్యలు

## – అధిక ఫోన్ వినియోగంపై “ప్రజాజ్యోతి“ ప్రత్యేక కథనం



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 30:**

ఒకప్పుడు రైల్లోనో, బస్సులోనో కూర్చునేందుకు చోటు దొరకకపోతేనే ప్రయాణికులు బాధపడేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. కూర్చునేందుకు చోటు దొరికిందా లేదా అన్నది కంటే చేతిలో మొబైల్ ఉందా లేదా అన్నదే చాలామందికి ముఖ్యం! సీటు దొరికితే చాలు టక్కున ఫోన్‌లో తలదూర్చేస్తున్నారు. నిలబడి ప్రయాణిస్తున్నా ఫోన్ వినియోగం తప్పడం లేదు.కూర్చున్నా, పడుకున్నా, నడుస్తున్నా, బయట తిరుగుతున్నా చివరకు భోజనం చేస్తున్న సమయంలోనూ మొబైల్ చేతిలోనే ఉంటోంది. గంటల తరబడి స్క్రీన్‌ను చూస్తూ మెడను వంచడం, ఒకే భంగిమలో కూర్చోవడం, వేళ్లతో నిరంతరం స్క్రోల్ చేయడం, టైప్ చేయడం వంటి అలవాట్లు ఇప్పుడు ఆరోగ్యానికి కొత్త సమస్యలను తెచ్చిపెడుతున్నాయి.

### ‘టెక్ నెక్’తో తలనొప్పులు..

స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరుగుతున్న కొద్దీ ముఖ్యంగా టీనేజర్లు, యువతలో ‘టెక్ నెక్’ లేదా ‘టెక్స్ట్ నెక్’ వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మెడను ఎక్కువసేపు ముందుకు, కిందికి వంచి ఉంచడం వల్ల మెడ కండరాలు, స్నాయువులు, కీళ్లపై నిరంతరం ఒత్తిడి పడుతుంది.దీంతో మెడ నొప్పి, భుజాల నొప్పి, తలనొప్పి, చేతుల్లో జలదరింపు, కండరాల బిగుతు, చేతులలో నొప్పి వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. దీర్ఘకాలం ఇదే భంగిమ కొనసాగితే కండరాల సమతుల్యత దెబ్బతిని సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

### తల బరువు.. మెడపై మరింత భారం

మొబైల్ చూస్తున్నప్పుడు మనకు తెలియకుండానే తల ముందుకు, కిందికి వాలిపోతుంది. తల నిటారుగా ఉన్నప్పుడు మెడపై పడే భారం తక్కువగా ఉంటుంది. కానీ తలను ముందుకు వంచే కొద్దీ మెడపై పడే ఒత్తిడి గణనీయంగా పెరుగుతుంది.తల సుమారు 15 డిగ్రీలు వంగినప్పుడు మెడపై భారం దాదాపు 12 కిలోలకు, 30 డిగ్రీల వద్ద 18 కిలోలకు పైగా, 45 డిగ్రీల వద్ద 22 కిలోలకు పైగా, 60 డిగ్రీల వద్ద 27 కిలోలకు పైగా పెరగవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి.అంటే చేతిలో కొన్ని వందల గ్రాముల బరువున్న ఫోన్‌ను చూస్తూ మన మెడ, వెన్నెముకపై మాత్రం అనేక కిలోల అదనపు భారం మోపుతున్నట్లు.



### కూర్చున్నా.. పడుకున్నా.. తప్పు భంగిమే

ఫోన్ వినియోగంలో సమస్య కేవలం మెడకే పరిమితం కాదు. మొబైల్‌ను పట్టుకునే సమయంలో చేతులు, మోచేతులు, భుజాలు, కండరాలు, మణికట్టు, వేళ్లు అన్నీ పనిచేస్తాయి.సోఫాలో కూర్చుని ముందుకు వంగి ఫోన్ చూడటం మంచంపై ఒకవైపు ఒరిగి స్క్రీన్ చూడటం చేతులను ఎక్కువసేపు పైకి ఎత్తి పట్టుకోవడం ఇవన్నీ శరీరంలోని వివిధ భాగాలపై ఒత్తిడిని పెంచుతాయి.ముఖ్యంగా ఒకే భంగిమలో ఎక్కువసేపు ఉండటం వల్ల కండరాలు నిరంతరం ఒత్తిడికి గురవుతాయి. కాలక్రమంలో ఇది కండరాల బలహీనత, నొప్పులు, కీళ్ల సమస్యలకు దారితీయవచ్చు.

### చేతులు, మణికట్టుకూ ముప్పే..

మొబైల్ వినియోగం పెరిగేకొద్దీ మణికట్టు, వేళ్ల సమస్యలూ పెరుగుతున్నాయి. నిరంతరం టైప్ చేయడం, స్క్రోల్ చేయడం, ఒకే వేలితో పదేపదే ఫోన్ ఆపరేట్ చేయడం వల్ల వేళ్లు, బొటనవేలు, మణికట్టు ప్రాంతాల్లో ఒత్తిడి పెరగవచ్చు.కొంతమందిలో బొటనవేలు మొద్దుబారడం, నొప్పి, మణికట్టు అసౌకర్యం వంటి లక్షణాలు కనిపించవచ్చు. వీటిని సాధారణ సమస్యగా తీసుకుని నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు.

### ఫోన్ వాడేటప్పుడు ఇలా చేయండి..

**- మొబైల్‌ను వీలైనంత వరకు కళ్లకు సమాంతరంగా ఉంచాలి.**

**- మెడను ఎక్కువగా వంచి ఎక్కువసేపు ఫోన్ చూడకూడదు.**

**- కూర్చునేటప్పుడు వెన్ను నిటారుగా ఉండేలా చూసుకోవాలి.**

**- ఒకే భంగిమలో ఎక్కువసేపు ఉండకుండా మధ్యమధ్యలో విరామం తీసుకోవాలి.**


**- ఎక్కువసేపు టైప్ చేయడం, స్క్రోల్ చేయడం తగ్గించాలి.**

**- ఫోన్ మాట్లాడేటప్పుడు మెడభుజాల మధ్య ఫోన్‌ను ఇరుక్కుపెట్టుకుని మాట్లాడకూడదు.**

**- పడుకుని పుస్తకం చదివినట్టుగా ఫోన్ చూడటం మానేయాలి.**

**- నడుస్తూ, ముఖ్యంగా మెట్లు ఎక్కుతూ లేదా వ్యాయామ పరికరాలపై ఉండగా ఫోన్ వినియోగించకపోవడం మంచిది.**

**- భోజనం, టీవీ, కంప్యూటర్ వంటి పనులతో పాటు ఫోన్‌ను ఉపయోగించే మల్టీ టాస్కింగ్ అలవాటును తగ్గించాలి.**





### ఎంత తక్కువగా వాడితే అంత మంచిది..

మొబైల్ మన జీవితంలో తప్పనిసరి సాధనంగా మారిపోయింది. పూర్తిగా దూరంగా ఉండటం సాధ్యం కాకపోయినా అవసరానికి మాత్రమే ఉపయోగించడం మాత్రం మన చేతుల్లోనే ఉంది.మెడ నొప్పి, భుజాల నొప్పి, చేతుల్లో జలదరింపు, మణికట్టు నొప్పి, తరచూ తలనొప్పి వంటి లక్షణాలు పదేపదే కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్య నిపుణులను సంప్రదించాలి.ఫోన్‌ను వదిలేయాల్సిన అవసరం లేదు. కానీ ఫోన్ కోసం మన శరీరాన్ని వంచేయాల్సిన అవసరం మాత్రం లేదు.

# బోడపల్లి నుండి డబ్బా వాగు వరకు రోడ్డు విస్తరణ పనులు

## – వాగుపైన వంతెనను పూర్తి చేసి ప్రయాణికుల సమస్యలు తీర్చండి.

## – ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి

**మునిపల్లి ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):**

మునిపల్లి మండల పరిధిలోని బోడపల్లి గ్రామము నుండి డబ్బా వాగు వరకు రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి.గత కొన్ని





సంవత్సరాలనుండి సింగల్ తారు రోడ్డు గున్న ఇక్కడ ప్రస్తుతం అదే రోడ్డు స్థానములో డబుల్ తారు రోడ్డు వేసేందుకు ప్రభుత్వం గతంలో మంజూరు చేసింది.కానీ అప్పటినుండి ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నో సార్లు ప్రజలు,ప్రజాప్రతినిధులు ప్రభుత్వాలకు పిర్యాదులు చేస్తూనే వచ్చారు.ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం డబుల్ తారు రోడ్డు నిర్మాణం కొరకు టెండర్లను పిలిచింది.పనులను ప్రారంభించింది. ముందుగా సింగిల్ పాత తారు రోడ్డు కిరువైపుల ముళ్ళపొదలను తొలగించి చదును చేసింది.ప్రస్తుతం డబల్ రోడ్డు కు సంబంధించి నాణ్యమైన మొరము పోస్తూ పౌండేషన్ పనులు చేస్తున్నారు. తర్వాత కంకర,తారు రోడ్డుకు సంబంధించిన పనులను చేపట్టనున్నట్లు కాంట్రాక్టర్లు ప్రజా ప్రతినిధులు చెపుతున్నారు. ఈ రోడ్డు పూర్తయితే ఈ ప్రాంత ప్రజలు ప్రయాణ సమస్యలు తొలగుతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డబ్బా వాగు పైన వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని,ప్రజాప్రతి నిధులను కాంట్రాక్టర్లను కోరుతున్నారు.వంతెన నిర్మాణం పనులుదాదాపు



దగ్గరి దశకు చేరుకున్నాయి.మధ్యలో ఒకటి రెండు పిల్లర్ల దూరంలోనే పై కప్పు పనులు మిగిలి ఉన్నాయి.వీటిని కూడా పూర్తిచేస్తే ప్రజలకు ప్రయాణము సులువవుతుందని ప్రజలు కోరుతున్నారు.

# పాండుపావని దంపతులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాహుల్ కిరణ్

**రాయికోడ్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి):**

రాయికోడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పాండుపావని వివాహ వేడుక ఘనంగా జరిగింది.ఈ వేడుకకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చంటి రాహుల్ కిరణ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్,ప్రధాన కార్యదర్శి శంకర్,సర్పంచులు రాధా తుకారం,శ్రావణి నిరంజన్,మైబు పటేల్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



# వినాయక చవితి ఉత్సవాలకు రామాయంపేటలో ముందస్తు ఏర్పాట్లు

**మెదక్ (ప్రజాజ్యోతి)**

వినాయక చవితి ఉత్సవాల సందడి రామాయంపేట పట్టణంలో ముందుగానే ప్రారంభమైంది. గణేష్ ఉత్సవాలకు సుమారు 15 రోజుల ముందే భారీ గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.విగ్రహ ప్రతిష్ఠాపనకు సంబంధించిన ఏర్పాట్లను హిందూ యూత్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. గణనాథుడికి దర్శనానికి పండగ సమయాలలో పెద్ద సంఖ్యలో యువత, భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రామాయంపేటసిద్దిపేట ప్రధాన రహదారి జనసంద్రమయ్యే అవకాశం ఉంది.ఉత్సవాల సందర్భంగా డోలు చప్పుళ్లు, భక్తుల నినాదాలు, యువత కేరింతలతో రామాయంపేట పట్టణం సందడిగా మారనుంది. వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.



# స్వయం సహాయక సంఘాలతో మహిళలకు కొత్త అవకాశాలు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 30:**

మహిళలు పొదుపు అలవాటును పెంపొందించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని పాలమూరు జిల్లా సమాఖ్య శిక్షకురాలు స్వప్న సూచించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం అతిమ్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల నిర్వహణ, బ్యాంకు రుణాల సద్వినియోగం, రుణాలను ఆదాయం పెంచే ఉపాధి అవకాశాలకు వినియోగించుకునే విధానాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలతో పాటు గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ..గ్రామ మహిళల అభివృద్ధికి తన వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ సాయిలు, వీఓఏ పిరయ్య, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు

**నారాయణఖేడ్, ఆగస్టు 30:**

నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 7వ వార్డులో వెలుగని విద్యుత్ దీపాల స్థానంలో నూతన ఎల్ఈడీ లైట్లను ఆదివారం వార్డు కౌన్సిలర్ విజయ్ బుజ్జి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వార్డులో పాడైన, వెలగని విద్యుత్ దీపాలను గుర్తించి వాటి స్థానంలో కొత్త ఎల్ఈడీ లైట్లను అమర్చామన్నారు. దీంతో రాత్రి వేళల్లో ప్రధాన వీధులు, కాలనీల్లో మెరుగైన వెలుతురు అందడంతో ప్రజలకు ఇబ్బందులు తగ్గనున్నాయి.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.



# అడ్డూ అదుపూ లేని అక్రమ నిర్మాణాలు..

## - అనుమతులు లేకుండానే వెంచర్లు..

## - నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

కొండాపూర్ మండలంలోని మల్కాపూర్,మల్లేపల్లి, మన్సాన్పల్లి, మునిదేవునిపల్లి గ్రామాల పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని





వెంచర్లు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిర్యాదులు, పత్రికా కథనాలు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాల వెనుక అధికారుల నిర్లక్ష్యమా, రాజకీయ అండదండలా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దశదిన కర్మలో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి

## - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాఎంసిద్దం. ఉజ్వల్ రెడ్డి

**జహీరాబాద్, ఆగస్టు30 (ప్రజా జ్యోతి న్యూస్)**



పట్టణంలోని అల్లీపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి మాతృ మూర్తి కొల్లిపాక పార్వతమ్మ దశదిన కర్మలో పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాఎంసిద్దం. ఉజ్వల్ రెడ్డి. ఈ కార్యక్రమం లో వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, మాజీ వైస్ యం.పి.పి రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగిశెట్టి, హన్మంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మైనొద్దిన్ పటేల్, అశోక్, ఎల్గోయి జగదీశ్, సిద్దారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువలకు మహర్దశ!

## - వర్షాలతో నిండిన కాలువల శుభ్రతకు శ్రీకారం

## - సర్పంచ్ కోడి గంగారాం ఆధ్వర్యంలో

## పారిశుద్ధ్య పనులు ప్రజల హర్షం

**కల్హేర్ ఆగస్టు 30:ప్రజా జ్యోతి.**



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మురుగు కాలువలు పూర్తిగా నిండిపోవడంతో గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. సర్పంచ్ కోడి గంగారాం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు రంగంలోకి దిగి మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురికిని తొలగిస్తూ శుభ్రపరిచే పనులను చేపట్టారు.కాలువల పక్కన అవసరమైన చోట్ల గోడ నిర్మాణ పనులు చేపట్టడంతో పాటు, రహదారికి ఇరువైపులా పేరుకుపోయిన మురికిని తొలగించి మరమ్మతు పనులు నిర్వహిస్తున్నారు

**. దీంతో వర్షపు నీరు, మురుగు నీరు రహదారులపై నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటున్నారు.**

గ్రామంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పనులు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో మురుగు నీరు నిలిచిపోకుండా , దోమలు, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టడం శుభపరిణామమని ప్రజలు పేర్కొన్నారు.గ్రామంలోని మిగిలిన ప్రాంతాల్లోనూ మురుగు కాలువల శుభ్రత, రహదారుల మరమ్మతు పనులను వేగవంతం చేసి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

# మండలంలో యం పీ డి లేరు

## - గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు.

## - వర్షాకాలము వచ్చి రెండునెలలు పూర్తయి నప్పటికీ కనీసం శానిటేషన్ పరిశుద్ధం పనులు చేపట్టని దుస్తితి- ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి- రోగాల భారిన ప్రజలు

**మునిపల్లి ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):**



మండలములో శాశ్వత మండల అభివృద్ధి అధికారి యం పీ డి ఓ లేనందున అభివృద్ధి కుంటుపడుతుందనే ఆరోపణలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. వర్షాకాలము సీజను ప్రారంభమై మూడు నెలలు పూర్తయుతున్నప్పటికీ గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు ,శానిటేషన్,నీటి క్లోరినేషన్ తదితరపనులను చేపట్టి సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు రోగాల భారిన పడకుండా చూడాల్సిన అధికారులు లేకుండా పోయారని విమర్శలు వస్తున్నాయి.అలాగే



వైద్యాధికాలు కూడా పరిశుద్ధము చర్యను చేపట్టి సీజనల్ వ్యాధులున్న వాటిని అరికట్టడంలో విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. శానిటేషన్ పరిశుద్ధం,నిధులు సీజన్ల వారిగా ప్రభుత్వము విడుదల చేస్తుంది.అలాగే హెల్త్ అధికారులను,ఇన్స్పెక్టర్లను, హాస్పిటల్ లో నియమిస్తుంది.వీరి నెలనెలా వేలకొలది వేతనాలు ఇస్తుంది.కానీ వీరంతా ఏం చేస్తున్నారు.ఎక్కడున్నారో తెలియని అయోమయ పరిస్థితి ఉందని ప్రజలు అంటున్నారు. ముఖ్యంగా సుమారు 25 రకాల వ్యవస్థలు ప్రభుత్వము తరపున ప్రజలకు నిరంతరము సేవలందించాల్సి ఉంటుంది.కానీ అవేమీ లేకుండా మొక్కుబడిగా కొన్ని శాఖలు మాత్రమే మండలములో సేవలుఅందిస్తున్నాయని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పట్టించుకోవటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.మండలములో 30 గ్రామ పంచాయతీలున్నాయి. 30 మంది సర్పంచులు,ఉపసర్పంచులున్నారు. పంచాయతీ కార్య దర్శుల విషయములో కూడా నిర్లక్ష్య దూరని కనపడుతుందనే ఆరోపణలు గ్రామాల్లో వినిపిస్తుంది.కొంత మంది కార్యదర్శులకు అదనపు బాధ్యతలు ఉన్నట్లు తెలుస్తోంది.నిధుల కొరత,విధుల్లో నిర్లక్ష్యం కనిపిస్తుందని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవటం లేదని ప్రజలుఅభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు . కొన్ని పరిస్థితుల్లో మండల అభివృద్ధి అధికారి లేకపోతే మండల పంచాయతీ అధికారి (యం పీ ఓ)అభివృద్ధి పనులను వేగవంతం చేసేలా,పంచాయతీలను ఆడిట్ చేయాలని నిబంధనలున్నాయి.కానీ ఇక్కడ ఇవన్నీ ఏ మాత్రం చేపట్టకుండా ఎవరికి వారే యమునాతీరే అన్న చందంగా మునిపల్లి మండల పరిపాలన కొనసాగుతుంది. ప్రస్తుతం మండలములో యం పి డీ ఓ ,యం పి ఓ ,స్థానములో సూపర్ డెంట్, మాత్రమే యం పి డీ ఓ భాధ్యతలను చేపడుతూ మొక్కుబడి పరిపాలనను కొనసాగిస్తున్నారనడానికి నిదర్శనంగా పేర్కోవచ్చు. మండలంలో శాశ్వత యం పి డీ ఓ ను నియమించి మండల పరిధి లోని అన్ని గ్రామాలు అభివృద్ధికి తోడ్పడేలా జిల్లా కలెక్టర్ ,ప్రజా ప్రతినిధులు,చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

---

# బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

## - తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ డిమాండ్.

**మునిపల్లి ఆగస్టు 30 (ప్రజాజ్యోతి)**

రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడంతో అనేక మంది విద్యార్థులు తమ చదువును కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.విద్య ప్రతి విద్యార్థి హక్కు అని, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుని, ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, బకాయిలను పూర్తిగా చెల్లించి విద్యార్థులకు న్యాయం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని రమేష్ యాదవ్ తెలిపారు.“విద్యార్థుల భవిష్యత్తు కోసం నిధులు విడుదల చేయడంలో ఆలస్యం వద్దు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి.”



ఇట్లు.రమేష్ యాదవ్

రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ రాజ్యాధికార పార్టీ

# కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్య పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

## - ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తాం

## - ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

**జహీరాబాద్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి న్యూస్)**

నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీల అమలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమరభేరికి సన్నాహక సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి వర్యులు, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు నిర్వహించిన ఈ సమావేశం లో జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ





సందర్భంగా నియోజక వర్గంలోని రహ దారులు, డ్రైనేజీ, తాగు నీరు, చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యలు, సంక్షేమ పథకాలు తదితర ప్రజా సమస్యలపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నప్ప టికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని నాయకులు విమర్శించారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున బలమైన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచి, ప్రజా సమస్య లపై ప్రభుత్వాన్ని నిలదీ సేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సమరభేరికి సిద్ధం కావాల ని పిలుపునిచ్చారు. కేసీఆర్ మార్గదర్శకత్వంలో, కేటీఆర్, హరీష్‌రావు నాయకత్వంలో ప్రజల తరఫున బీఆర్ఎస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం,మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, కౌన్సిలర్ అబ్దుల్లా, కలీమ్ , నరసింహ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఆయి మాత కన్నుమూత

## - ఆరు దశాబ్దాలుగా సమాజ సేవకు అంకితం

## - అంత్యక్రియలో పాల్గొన్న మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్

**జహీరాబాద్, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి న్యూస్)**

నియోజకవర్గ జహీరాబాద్ పట్టణ పరిధిలోని సుమారు ఆరు దశాబ్దాలుగా సమాజ సేవకు అంకితమై, ఎంతో మందికి మార్గదర్శ కంగా నిలిచిన ఆయిమాత కన్నుమూశారు. అయి మాత మృతి సమాజానికి తీరని లోటని పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జనార్ధన్ తెలిపారు. ఆయి మాత సేవలను స్మరించు కుంటూ పలువురు నివాళులర్పించారు.ఆయి మాత గారు ఇక లేరనే విషాద వార్తను తెలియ జేయడానికి చింతిస్తున్నాను. ఎంతో మంది జీవితాలను సన్మార్గంలో నడిపిస్తూ, వారికి బంగారు బాట వేసిన గొప్ప శక్తి ఆయి మాత. సుమారు ఆరు దశాబ్దాలుగా సమాజ సేవకు అంకితమై, ఎంతోమందికి మార్గదర్శ కంగా నిలిచిన ఆయి మాత సేవలు చిరస్మరణీయం. వారి మరణం సమాజానికి తీరనిలోటు. ఆయి మాత అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఆయి మాత ఆలయంలో నిర్వహించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ అంబడాస్ రాజేశ్వరరావు పాల్గొని ఆయి మాతకు నివాళులర్పించారు. అయి మాత ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు, భక్తులు, అభిమానులకు భగవంతుడు మనో ధైర్యం ప్రసాదించాలని పద్మశాలి సంఘం నాయకులు ప్రార్థించారు. అంతక్రియ కార్యక్రమంలో కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోనికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి కల్హేర్

**కల్హేర్. 30.ఆగస్టు. ప్రజా జ్యోతి**

హైదరాబాద్ కొంపల్లిలో మహారెడ్డి వెంకట్‌రెడ్డి గారి కుమారుడి వివాహం, వెంకమ్మ గారి హన్మంత్‌రెడ్డి గారి కుమార్తెతో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు కల్హేర్ మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాచేపల్లి పీఏసీఎస్ చైర్మన్, సంగారెడ్డి వైస్ చైర్మన్ సాయిబాబా గౌడ్, మహారెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రశాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు. ఎస్.ఐ నారాయణ గారి కుమారుడి వివాహ వేడుకలో, అలాగే కద్పల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ చంద్రయ్య గారి కుమారుడి వివాహ వేడుకలో కూడా కల్హేర్ మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో బైరు భాస్కర్, మధుసూధన్, ప్రశాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

